మో: ఛా యేమిటా అశుభపు మాటలు రామం' పెళ్ళి అనుకున్నది మొదలు చూస్తున్నా చూస్తున్నా . ఎప్పుడూ చావులే . ఎలా వచ్చేదుస్తుందో అసలీ పెళ్ళి కార్యం!

రామం: - అదేమిటి బావా! నీవే అశుభపు మాటలు అంటూ పైగా యితరులను అంటున్నావు.

మో: - ఏదో పెద్దమనుషులాగా అంటున్నావు రామం! ఓ పెద్దపనులాట నా నోటి నుంచి జారిందనుకో దాన్ని పట్టుక యింతల్లిపాటి పాపమంటించేనా! ఏమిటిది ఈ పెళ్ళి కూడా దాన్ని చెప్పించాలి? (పేరంటంవైపు గుర్రుగా చూస్తాడు) మాటిగ చెప్పినా పోరేం ఈ యింకా మొహం చూస్తూ నిలబడ్డారేం ఈ . పో (పేరంటం పరుగెత్తుతారు.)

మో: సరి యిక ఏమైనా కాని, బజారు సామానులన్నీ జాబితా ప్రకారం పట్టుకొచ్చేశావా రామం?

రామం:- ఆ అన్నీ వచ్చేసినట్టే . పట్టు పేకలు మాత్రం రెండేరెండు వారికాయి యింకో ఒకడజన్ తెప్పించమని దుకాణం నాగయ్యతో చెప్పాను. ఈ సాయంత్రానికి తప్పకుండా తెప్పించి పంపిస్తా నన్నాడు.

మో: ఈ పెళ్ళి గందరగోళంలో పిల్లాడి పుచ్చె వెనకాయి, ఉప్పు పండగ పనులు కానిపోతే.

రామం: అదే మల్లి అన్నాయిలా చెప్పు ఎలా!

మో: సరి చూడండప్పా మల్లి నీ పెండ్లింటావు వచ్చిన . పెళ్ళి పెద్ద వాడి మాట దక్కవాడి యింకా పట్టుకు రాలేదు. నాకి మాత్రం సంధియ కాపాయి కాపాడ వాడి పిలాయ ఎప్పుడు యిదేం కాలమో కాని ఈ ఒకరికొకరికి ఖర్చులు మా కొంపలో మేము మెరిగం చూదా.

రామం: అదిగాదు అసలు మనం పెట్టించిన మాట అబ్బాయికి నచ్చుతుందో. లేదో! బొంబాయిలో చదువుతున్నాడు. ఈ పెళ్ళి దానలో కట్టిన బట్టలు ఏం మెచ్చుతాడో చూడాలి!

మో: మరో ఒకటి కొత్తది తెప్పించు నాయనా ఆ అబ్బాయికి, సిల్కు ప్యాంటు పంపుతుంది.

రామం. ఇదుగో నాన్నా! ఏ మాట చెప్తున్నా ఖర్చు పెట్టాల్సిన సమయం వస్తే పెట్టాల్సిందే డబ్బు డబ్బు - ఖర్చు ఖర్చు అని ఆలోచిస్తున్నావే, పెళ్ళివాళ్ళు మీనమేషాలు ఖర్చు పెడ్తున్నది. సరేనా నాన్నా! ఈ పెళ్ళి అయ్యేవరకు ఖర్చులను గురించి గాని యేమాత్రమైనా నీవు గొణిగావా. మనం మర్యాదస్తులము నుంచి మెలగాలి చెప్పుకుంటా చెప్పుకుంటాము

మో: సరే రామం నీయిష్టం. ఏమైనా చేసుకో, నేను మాట్లాడానంటే నిన్ను పట్టుకొని తిట్టానంటే. ఇది నీ అక్కగారి సంసారం. చక్కా పెట్టుకుంటావో పాడు చేసుకుంటావో నాయనా రేపొద్దున్న వచ్చి వాళ్ళకి నాకెందుకొచ్చిన లంపటం చెప్పు?

రామం: అదో లిస్టు చూడు

మో: చాల్లే. లిస్టు నీవెందుకుంటావు సరేనని ఆ చెప్పేవి మట్టుకు ఏమో చెప్పు చూద్దాము.

రామం (జాబితా జేబులోంచి తీసి చదువుతాడు) మూడు డజన్ల వాషింగు సబ్బులు, రెండు డజన్ల టాయిలెట్టు సబ్బులు. 15 టిన్నుల నాటికెట్లు, 3 గ్రోసుల కత్తెరబూరాట్లు సిగరెట్ల పెట్టెలు. రెండు గ్రోసుల అగ్గిపెట్టెలు. 10 కాఫీ డబ్బాలు అందులో 5 పాలపిండి. 5 బ్రూకు బాండ్లు, 6 కోకో డబ్బాలు, 8 ఓవల్టీనులు, 3 స్నో సీసాలు

మో. బాగుంది రామం ఈ పెళ్ళిసామానులన్నీ. ఈ మట్టి మీదంటే యిన్ని సామానులయితే యెలాగ తెచ్చి యిస్తారే!

# పగ!

## ఒకటో రంగం

### రైతు ఇల్లు

పుల్లయ్య:- మొన్న సింగారం అమ్మనువస్తె సోలెడు బియ్యం కావాల్నంటె. యిచ్చినోడు లేడట. రామన్న మాదగ్గర లేవంటె. మాదగ్గర లేవని, జవాన్లు పిలిచినా. చేయిపట్టి యాడ్చినా. ఎవడూ కదల లేదట.

సుబ్బయ్య:- బియ్యం పోనీయి .మళ్లి ఆ ఊళ్లోనుంచి పోదామంటే బండి దొరకలేదు .ఎవరు యిస్తరు ?

పుల్లయ్య:- పిల్లాపోయిందా మరి ?

సుబ్బయ్య:- వాళ్ళు నెత్తిన పెట్టుకొని ఏమిచేస్తరు? ఊళ్లో నింపబడితే పురుడు దక్కేటట్టు లేదాయె. ఊరును ఏమిచేస్తనో మాటా అని ముంచుకుపోయిందట.

పుల్లయ్య:- మాట మల్లె .మరి ’

సుబ్బయ్య:- అది వినరాదు! సాకలోళ్ళు అంతా యిండ్లల్లో లేమని తప్పించుకున్నారట. రూపాయి, రూపాయి. యిస్తమంటే. అయినా ఎంతో బ్రతిమిలాడితె, యిద్దరు సాకోళ్లు వచ్చిండ్రట. వాళ్ళైనా రూపాయాలు చేతులపెడితినె, వస్తమన్నారట. లేపుడా! అనుకుంటూ పటేలు ఎక్కడ్డో తెచ్చి యిచ్చిందట అప్పుడు.

పుల్లయ్య:- సాకోళ్ళు మాగవారికింత్రు. వాళ్ళకు ఏమువచ్చింది ముప్పత్తి?

సుబ్బయ్య:- మన పెద్దయి లేరు ? అమ్మను మెరికాడి మనసు పెరుగుతదో! యెక్కడ నొప్పి అయితదో! యేమి రోగమొస్తదో! అని యెంతభయం యెంతవాక వాళ్ళకు.

ఒ. పో.- (సంచివెతికి) బీడీబుడ్డి యిదిగో.

రెం. పో:- (నిముషము చూచుకొని) నాబిళ్ళ యిదేంది!

(ఇద్దరూ నిష్క్రమిస్తారు)

## రెండో రంగం

ఊరుచావిడి. అర్ధరాత్రివేళ.

(లాంతరు ఒకటి వెలుగుతూ వుంటుంది. అమీన్ మంచంపై కూర్చొని కునికిపాట్లుపడుతూ, అప్పుడప్పుడు ఎవరికోసమో ఎదురు చూస్తుంటాడు. మంచంపైన లోడుచేసిన పిస్తోలు వుంటుంది.)

అమీన్.- పిల్లపోయి చాలసేపైంది. యింకా రాలేదు. ఏమి కావచ్చు? పట్వారీ 'ఉన్నాడయ్యా. తప్పక ఉన్నాడు దొరకకపోడు' అని ఒట్లన్ని వేసుకున్నాడు. పట్వారి ఏమైన చేయలేదుకదా! ఎవణ్ణీ నమ్మటానికిలేదు. కాలం అంతా మారిపోయింది. పైకి 'హుజూరు హుజూరు' అని అన్నా లోపల పూర్వపు భయభక్తులు ఒకటికి లేవు. ఏమిటి పిల్ల నేనుపోతే యింతసేపు పట్టేదా? పట్వారి స్వంతమనుషుల సిఫారసుచేసిని చెప్పినాడు ఏమి చేసిందో! నిద్రపోయిందా? కాదు ఏదిలేక అంతా వాడు ఏ కప్పంగుండానో కనిపెట్టి ఉడాయించిందేమో! పిల్ల తెలివులు యింతే

(ఇంతలో రెండో ఉద్వేగంగా మాట్లాడుకుంటున్న మనుషుల చప్పుడు వినబడుతుంది. ఆ చప్పుడు విని అమీన్ పిస్తోలుతీసుకొని లేచి ఆ ధ్వని ఏమిటో కుతూహలంగా వింటూ అటుయిటు తిరుగుతుంటాడు. చప్పుడు మరింత దగ్గరౌతుంది. యింతలో నరసింహారెడ్డిని గట్టిగా రెక్కలుపోసి ఆ ఇద్దరు పోలీసులు పట్టుకొని వస్తారు.)

అమీన్.- పట్టుకున్నారు! సాబాస్! నాకు నమ్మకలేకుండె మీరు పట్టుకుంటారని' చాల గొప్పపని చేసిన్రు. తీసుకరాండి యిటు.

రెం. పో: - కోమటియింట్లో ఏమన్నతిందువు పా.

ఒ. పో·- లే .

(నరిసింహారెడ్డి కడాలలు పట్టుకొని బాధపడుతూ లేస్తాడు. అంతా ఒక పైపున లోపలికివెళ్ళి రెండోపైపున ప్రవేశిస్తారు. నర్సింహారెడ్డి గోడకు చేర గిలబడతాడు. పోలీసు ఎలవాణ్ణి కూతలువేస్తాడు. ఎలవాడు ఉరికి వస్తాడు. ఎలవాడు క్షణంలోపోయి పోలీసువాళ్ళ వండుకోదానికి బియ్యం, ఉప్పు, చింతపండు మిరపకాయలు, కాశినిపాలు తెస్తాడు. నర్సింహారెడ్డి పాలుతాగి కొంచెం తెప్పరిల్లుతాడు.)

ఒ. పో: - (రెండో పోలీసుతో) అన్నం తొందరగా కానీయ్. యిక్కణ్ణే చీకటి అయితది.

రెం. పో.- (నరిసింహారెడ్డితో) అన్నం. అన్నం. అని చస్తూం టవి. ఈ ధనియాలు కొంచెం నూరు, అట్లనే అల్లం. మిరప కాయలు.

నరిసింహా.- మంచిది.

రెం. పో అరేయి . మరిచినా. ఎరోడూ! కోడి తీసక రారా!

ఎలవాడు: - అయ్యా . దొరుకుతది.

ఒ. పో:- హత్ ఉరుకు.

రెం. పో:- అల్లం దాగానూరు.

(నరిసింహారెడ్డి నూరిపోతాడు. కాని సంకెళ్ళ అడ్డం రావటంవలన నూరరాదు.)

నరిసింహా.- పీలుకాపెటంలేదు.

ఒ. పో - కప్పు తీసెయ్! యిప్పుడు పోతాడూ! అయిన శాస్తి చాలదూ!

(రెండోపోలీసు తీస్తాడు)

మనకి అసలు నాకు జర్నలిజం అంటే చాలాయిష్టం ఆ జర్నలిజంతో నా జీవితమంతా ధారపోసేద్దామనుకుంటున్నాను.

(రమణ ప్రవేశించి, తన స్నేహితుల్నిచూసి పొంగి పొంగివచ్చే దుఃఖంతో గబగబా వచ్చి శివాన్ని కౌగలించుకుంటూ)

రమణ:— ఒరేయ్! శివం! (ఏడుస్తూ) అనుకున్నంతపని అయింది. నా పరీక్ష పోయిందిరా మా నాన్నకు కోపంవచ్చి నన్ను యింటి నుంచి గెంటేశాడు.

శివం — అరెరే! పాపం! యింట్లోంచి గెంటేయడమే!

రమణ మరే! మా సవతి తల్లిలాగా బాగా పురి ఎక్కించేసిందిరా యీ విషయంలో

జ్యోతి పాపం! ఎంత కష్టం వచ్చిందిరా నీకు నీ చెయ్యి చూసి ముందే అనుకున్నాను నీకు ఎప్పుడో ఒకప్పుడు యిటువంటి కష్టం వస్తుందని.

రమణ — పైగా మా నాన్నకి మనం నాటకాలు వేయడం. ఎన్నికలలో పాల్గొనడం. సినిమాలకు పోవడం. మొదలైనవన్నీ తెలిసేయట. "యిటువంటి దౌర్భాగ్యపు పనులన్నీ చేస్తే యింక చదువులేం సాగుతాయి! పరీక్ష పోయిందంటే పోదూమరి! నీకింతే శిక్ష" అని యింట్లోంచి గెంటేశాడురా!!

హాస్యం:— (వ్యంగ్యంగా) మీ బ్రతుకులూ హాస్యమై పోయింది పాపం!

రమణ. పోనీ నా అంతట నాకు నాటకాలు వేసే భాగ్యమైనా కలిగింది కనుకనా. మీరంతా నాటకాలు వేస్తూంటే ప్రక్కనుంచి అవీ యివీ అందించి సహాయాలు చేసేవాణ్ణి. నాటకంలో ఒక ఛాన్సు యిప్పించమన్నారా అంటే మీరు ఇచ్చినా యిచ్చేరా! ఎన్నికలలో పాల్గొనటం నిజమే! కాని అప్పటి కప్పుడు ఏదో ఉద్రేకంవచ్చి నిలబడటానికి మాటిచ్చేశాను. అంతే పోనీ చదువు భ్రష్టుచేస్తే

శపం:— కావలసినంత. ఇప్పటిదాకా నేనొక్కణ్ణే కొడుకునిగా. నామీద కోపంవచ్చినప్పుడల్లా నా పీడవదల్చుకుందామని 'యింకా పిల్లలు పుడతారా లేదా' అని జాతకం చూపించుకుంటూంటాడు. తనకు పుట్టే కొడుకు గొప్పవాడై సుపుత్రుడవ్వాలని ఆయన కోరిక.

ఫపం — నీకు పెళ్లి కాలేదుగా యింకా.

శపం:— లేదు. కాని ఒక మేనరికం ఉంది వాళ్ళు నాకు యివ్వాలనుకుంటున్నారు.

ఫపం.— (యీలలు, చిటికలు వేస్తూ) మా నాన్నను నీ కాళ్ళ దగ్గరికి తీసుకువచ్చే పూచి నాది. అలాచేస్తే, మాకు బహుమానం ఏం యిస్తావు?

శపం.— ఒకవేళ పరీక్ష ప్యాసయివుంటే ఎల్లాగ "ఒక టీ పార్టీ" యివ్వాలిగా మీకందరికీ! దానికి పదిరెట్లు ఒక మంచి టీ పార్టీ యిస్తాను

ఫపం:— మమ్మల్ని ఉత్తి టీ పార్టీలతో సంతోషపెట్టలేవు. మాకేమన్నా డబ్బు పుట్టచెబుతానంటే .

శపం:— ఒరే! నన్ను యింకా ఏడిపించండర్రా! కాలేజీలో ఉన్నప్పుడు మీ ఖర్చులన్నీ చాలావరకు నే భరించేవాణ్ణి కదుర్రా! యీమాత్రం సహాయం చేసి పెట్టండర్రా!

సపం — ఫపం! యింకా వాడిని ఏడిపించకు అసలే కష్టంలో ఉన్నాడు.

ఫపం:— సరే తప్పకుండా సహాయం చేస్తాం శపం! ఇంక ఏద్వదం మానేయి... (అందరితో) ~~మీరంతా కూడా యీ విషయంలో సాయం చేయాలర్రా!~~

అందరూ:— తప్పకుండా

~~ఫపం:— సరే పదండర్రా! మీ కందరికీ ఒక కోసాయిచెప్తా చెబుతాను మన శపం విషయంలో.~~

ఆడదాని అందంలా
ఆకాశంలో వెలుగుల్లా
అనంత ప్రకృతిలా

ఆకర్షించును! ఆకర్షించును!
గొప్పతనం! గొప్పతనం!

విశ్వవ్యాప్తమయిన వాయువు గురించి, కనిపించని అనంతమైనటు వంటి గొప్పతనం గురించి, యింకా మొదలైన వాటిని గురించి మెరుగు తీగల్లా తళుక్కుమనే భావాలతో శర్మగారు గీతాలు రచించారు. మీ అబ్బాయి అయితే యీ పుస్తకం మీకు చూపించనేలేదా?

శివం :- అంత యోగ్యత లేదు నాయనా. (మందహాసంతో) పరీక్షలో తప్పిపోయాడని ఏదో కోపంవచ్చి యింట్లోంచి గెంటేశానుగాని మా వాడు యింత గొప్పవాడవుతాడని నాకేం తెలుసు?

ఫణం — అయ్యయ్యో! ఎంత తప్పుపని చేశారు?

శివం :— యిప్పుడు చాలా విచారిస్తున్నాను. మా వాడి జాడ మీకేమైనా తెల్సునా బాబు!

ఫణం .— తెలియకేమండి! గొప్ప రచయితలంతా కలిసి పట్నంలో 'విజ్ఞాన విజృంభణ సమాజం' అని ఒకటి తెరిచారు. దానికి మీ అబ్బాయిని అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. అది చాలా గొప్ప పదవి. ఎంతో గొప్ప రచయిత అయితేగాని ఆ పదవి అలంకరించడం కష్టం.

శివం :— అలాగాండి! మరి మా వాడికి జీతమేమైనా యిస్తారా?

ఫణం .— దానికి జీతం ఏమీ ఉండదండి. అయినా డబ్బు కావాలంటే లక్షలాదిరూపాయలు ప్రజలే యిస్తారు అటువంటి గొప్పవాళ్లకు; యిటువంటివన్నీ ప్రజాసేవచేసే సంఘాలు. గాంధీగారికి ఏం జీతం యిచ్చారని ఆయన ప్రజాసేవ చేశారు? అలాగే మీ అబ్బాయికూడ

ఫూరా నాయనా! పోతే పోయింది వెధవ పరీక్ష! మళ్ళీ వచ్చే పిచ్చి! మా శవం ఆహాహా ఎంత మంచివాడు! ఎంత గొప్ప వాడు. సుపుత్రుడు అంటే వీడే!

( ఇహం, పరం, ఫలం, శూన్యం రాక )

శవం :— ఏమిటి! మీరంతా యిలా వచ్చారు!

ఇహం :— శవంగారబ్బాయి జాతకం చూడాలని వచ్చానండి

ఫలం :— వారిని కలుసుకొని వారి గీతాలు స్వయంగా వినాలని వచ్చాను.

పరం. నాకు అప్పుడప్పుడు యిలాంటి కలుసుకోవలసిన పనుంటుంది లెండి

శూన్యం :— మీ అబ్బాయిని కూడా స్వయంగా కలుసుకుని వివాహ విషయం ప్రస్తావిద్దామని వచ్చాను.

శవం :— అయితే శవం! వీరి అమ్మాయిని నీకిస్తారట చేసుకుంటా వేమిటి? ఆయన 800 రూ. ల ఉద్యోగస్తుడట!

ధర్మం .— యిదేమిటి నాన్నగారు యిప్పుడు! ఉత్తయ్య ఏమన్నా అను కోను!

శవం :— బుద్ధిమంతుడంటే యిలా వుండాలి! విన్నారా వాణ్ణి!

శూన్యం :— సరే మీ యిష్టం.

శవం :— రా నాయనా! యింటికెళ్ళి కొన్నాళ్ళు అక్కడ వుండి మళ్ళీ విషయాలు చూసుకుందువుగాని

ఫలం .— ( ఫోనులో ) శవంగారా! .. యిప్పుడు చాలా పనిలో ఉన్నాను తరువాత మాట్లాడతాను. ఏమండోయి! చూశారా మా అబ్బాయితో మాట్లాడ్డానికి నిత్యమూ జనం యిలా హడావుడి చేస్తూంటారు.

# కనువిప్పు

## ఒకటో రంగం

*[మల్లయ్య. వయస్సు 40 సంవత్సరాలు. మంచముమీద, గొంగళి చుట్టపై కూర్చొని ఉంటాడు. మంచానికి చేతికర్ర నిలువుగా పెట్టి ఉంటుంది. తెర ఎత్తేసరకు మల్లయ్య పొగాకుకాడలు తీస్తూ కూర్చుంటాడు. కాసేపటికి గంగయ్య విచారంలో ప్రవేశించి నెత్తి గోకుతూ మధ్య, మధ్య తండ్రిని భయంతో చూస్తుంటాడు.]*

మల్లయ్య :— ఒరే గంగడు! ఏమైంది పోయిన పని? ఏమంటడు కొమరయ్యనాయ?

గంగయ్య ... (మాట్లాడడు.)

మల్లయ్య — ఏం పెట్టుకున్నవురా నోట్లో?

గంగయ్య — (మాట్లాడడు)

మల్లయ్య -- ఏందిరా, దయ్యం పట్టిందిరా. మాట్లాడవు?

గంగయ్య :- కొమరయ్య మామ

మల్లయ్య :— ఆఁ కొమరయ్య మామ?

గంగయ్య :- మన పేరు తీస్తే మండిపోతుందు.

మల్లయ్య — మంచి మనిసికాకపోయిందు!

గంగయ్య — యీరయ్యబావ ఇంటికే రానని ఉత్తరం రాసిండట.

మల్లయ్య :- ఆఁ రాకేంజేస్తడు

గంగయ్య — మన పుల్లమ్మను ఒద్దసంగా పెండ్లి చేయబట్టే యీరయ్య బావ మనిసెరిగింపంటు కొమరయ్యమామ.

మల్లయ్య :— దా, రంగయ్యా, దా, కూసో. నా మనసంతా ఎట్లగో ఉంది. ఇంకా నాకు బొగేయకు.

రంగయ్య :— అప్పుడూ అదే అన్నవు. నేనేదన్నా నీకట్టగే అనిపిస్తది.

గంగయ్య :— అంటే, మరి అప్పుడు యీరయ్యాబావంటే ఎంతమంచను కున్నం. సదువు కుంటాండె. ఇంతో ఇంతో యగసాయం ఉండె. ఒక్కడే కొడుకాయె. పుల్లమ్మ నసీబ్ బాగుందను కున్నాం.

మల్లయ్య — మనకు సదువులు అచ్చిరావురా! మన పనులు మనకు సక్కగుండాలెగాని, ఈ సదువులు, కొలువులు మనకు పనికిరావు. సరే, పో. అమ్మ సకుగు ఏమంటదో.

( గంగయ్య వెళ్ళి పోతాడు. )

రంగయ్య :— యీరయ్య సంగతేమన్న తెలిసిందా?

మల్లయ్య .— ( తల నేలకువేసి ఆలోచిస్తాడు. )

రంగయ్య .— పాపం! పుల్లమ్మ, అందరు పోంగ మిగిలిసబిడ్డ తొందర పడి వాయితో పేళ్ళిను

మల్లయ్య .— పోనీ రంగయ్యా, ఆ సంగతెత్తకు.

రంగయ్య :— నేను పట్నంపోయి నిన్ననే వచ్చిన. సరే, మళ్ళా కల్సి నంట, నీ మన్సు దాగలేదు. ( వెళ్ళిపోతాడు. )

మల్లయ్య .— ఆ! పట్నం పోయొచ్చినవ దా, రంగయ్యా, దా, కూసో, ఏంసంగతి? మా అల్లుడు కనబడ్డిండా?

రంగయ్య :— పట్నం పోయినాక, నీ అల్లుడిని చూడకుండ వస్తనా?

మల్లయ్య — అట్లన! అయితె చెప్పవు? ఏమన్నడు? నీకెట్ల కలిసిండు? పట్నానికి దూరంగా ఎక్కడో పెద్ద బంగళాలో ఉంటడటగా! ఆడ వాడా దొరకటమే సానా కష్టమంటరు. మా గంగడు ఏమేమొ చెప్పుతుంటడు. సరే పోనీగాని, మరి ఏంమాట్లాడినవు?

# మాయరోగం

## ఒకటో రంగం

### ప్రదేశము పంతులుగారి గృహము

[ హాలలో మధ్య ఒక కుర్చీ, దానిముందు ఒక టేబుల్ - దానిమీద కొన్ని కాగితములు, సిరాబుడ్డి, కలము అమర్చబడి ఉండును. టేబుల్‌కు కుడి ఎడమ ప్రక్కల ఒక్కొక్క కుర్చీ వేయబడి వుండును. సేవకుడు టేబుల్ ప్రక్కన క్రిందపడివున్న పత్రము (కవరును) తీసి జాగ్రత్తగా టేబుల్ మీద వుంచి, ఓ ప్రక్కను వెళ్ళి దాని ప్రక్క గోడకు ఆనిస్తూ వుంటాడు —

ఇంతలో :—

ఎడమ భుజంమీద రాయని మడత - కుడిభుజంమీద కొళాయిసంచి - కుడిచేతిలో పంచాంగం - రొంటిలో పొడుంకాయ (వెండి పొన్నులది పెట్టెది) బొట్టు నెనుటను జాడుగా వరలి పిలక ముడివేసి వుండును - నడుము చుట్టు పింజలు పోసిన ధోవతి కట్టు - చేతులకు రెమ్ములకు విభూతి రేఖలు - నుదుటిమీద అడ్డబొట్టు పెద్దది కుంకుమబొట్టుతో సిద్ధాంతిగారు - (ఉ - హ్మ్) అని పెద్దగా దగ్గుతూ ప్రవేశిస్తారు.]

సేవకుడు.- (తలెత్తి గుమ్మంవైపు తిరిగి చూచి - చేతులు జోడించి - వంగి) దణ్ణాలండీ - బాబయ్య - దణ్ణాలు.

సిద్ధాంతి - దీర్ఘాయుష్మాన్భవ - పంతులుగారింట్లో వున్నారా ?

సేవకుడు - (వినిపించుకోకుండా) దీవించండి బాబూ! బాగా దీవించండి. చచ్చిపోతున్నా!

సిద్ధాంతి - ఆరోగ్యమస్తు - గృహే పుత్ర పౌత్రాభి వృద్ధిరస్తు!!

సేవకుడు :- ఆఁ ఆఁ - ఆగండి, ఆగండి బాబూ - అలా అనవద్దు! సరిగ్గా దణ్ణముపెడుతున్నాను ఓ బాబుగారు మా ఇంటోళ్ల మొదట్నుంచే పిల్లల

చం :- సరే మంచిది

అ :- మీరందరు చెప్పేది బాగానే వుంది. కాని, నాచేనుసంగతేమన్నట్లు?

లక్ష్మి :- అసలు నీచేనుగురించేకదా యీ చిక్కు అంతా. నీ యిబ్బందులు తొలగే మార్గమేమిటో మొదట నీవే చెప్పరా

అ .- మా నాయన నాకిచ్చిన భూమి నాకే వుండనివ్వాలి. దానిలో యే మరా మతులు చేసినా నేను చేసుకోవాలి కాని ఒకర్ని పిలవనిదే వచ్చి యిది యిలా చెయ్యి. అది అలా చెయ్యి అని అనవసరంగా కలుగ చేసుకోవద్దు. అంతేకాదు. నాచేనుకు వీరి పశువులు కాని. జీత గాండ్లు కాని రాకూడదు.

లక్ష్మి .- (వెం, చం నుద్దేశించి) యీ మాటకు మీరేమంటారు?

వెం :- అచ్చయ్య చెప్పినదంతా నా కిష్టమే

చం :- నాకు మాత్రం యిష్టం లేదు. నేనాయన చేనువైపైనా పొమ్మన్నానా?

అ :- నీవు నాతెరువు రానిదే యీ గొడవంతా యెందుకురా అంట? యింతవరకు జరిగినా నేనేమి అడగనంటాను. సరే కాని, ఇన్నాళ్ల నుంచి మేసినందుకు నష్టం?

చం :- యెవర్ని అడుగుతున్నావు నష్టం! యెప్పుడైనా ఒకటి అది మేస్తే యింతగొడవచేసి పైగా నష్టం కట్టివ్వమంటున్నావా?

అ - యెవరినో యెందుకడుగుతాను? మేసినవి నీయెడ్లు, అడిగేది నిన్ను.

చం .- నేను నష్టం కట్టివ్వడం నీవు తీసుకోవడం! మూల్లె కట్టుకుందువు గాని, కొత్త కంబళి తెచ్చుకో. లోకంలో ఎవ్వరి పశువులు చేనుమేస్తే నష్టం కట్టిస్తారేంటి?

లక్ష్మి :- తొందరపడకండి. ఒకదారినపడ్డ వ్యవహారాన్ని మళ్ళీ చిక్కుల్లోకి లాగకండి. పైరు వేసినదల్లా పండించుకొని తినడానికేగదా! అలాంటిదాన్ని పశువులు మేస్తే చేనుచేసినవాడేమి తింటాడు?

# ప్రచురణలు

౧. హైందవ ధర్మవీరులు (హైందవ ధర్మపోలిలు) ౦— ౬—౦
కీ॥ శే॥ సురవరము ప్రతాపరెడ్డిగారు

౨. ప్రాథమిక స్వత్వములు ౦— ౫—౦
కీ॥ శే॥ సురవరము ప్రతాపరెడ్డిగారు

3. ౪. కమాల్‌పాషా జీవితము (రెండు భాగములు) ౦—౧౨—౦
శ్రీ ఖండవల్లి బాలేందు శేఖరము

౫. ఔంధు సంస్థానము ౦— ౫—౦
శ్రీ పులిగడ్డ వెంకటసుబ్బారావు

౬. ప్రజలు—ప్రభుత్వము ౦— ౬—౦
కౌంట్‌లియో టాల్‌స్టాయ్

౭. గ్రంథాలయోద్యమము ౦— ౬—౦
కీ॥ శే॥ సురవరము ప్రతాపరెడ్డిగారు

౮. కాంగ్రెసు—సంస్థానాలు ౦— ౬—౦
శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య

౯. సంస్థాన సమస్యలు ౦— ౬—౦
శ్రీ భోగరాజు పట్టాభిసీతారామయ్య

౧౦ 'నా భారతదేశ యాత్ర' ౦— ౬—౦
హెచ్. ఎన్. బ్రెయిల్స్‌ఫర్డ్

౧౧. ౧౨ గాంధీ మహాత్ముడు (రెండు భాగములు) ౦—౧౨—౦
'విష్ణుచక్రం'

